షాద్‌నగర్ : ఫరూఖ్‌నగర్ ఈద్గా వద్ద ముస్లింలకు పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్

ఆమనగల్లు : పట్టణంలో మెకానిక్ బాబా నివాసంలోబక్రీద్ వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

షాద్‌నగర్ : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మొయినాబాద్: సురంగల్‌లో బక్రీదు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న ముస్లింలు

త్యాగానికి ప్రతీక బక్రీద్

- భక్తిశ్రద్ధలతో వేడుకలు
- ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు, నాయకులు

షాద్‌నగర్ : ఫరూఖ్‌నగర్ ఈద్గా వద్ద ముస్లింలకు పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కడ్తాల్: మండల కేంద్రంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

మొయినాబాద్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్ఐ ప్రసాద్, తదితరులు

మంచాల: ఆరుట్లలోని ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న ముస్లింలు, వివిధ పార్టీల నాయకులు

మొయినాబాద్ : మేడిపల్లిలో బక్రీద్ వేడుకలు జరుపుకొంటున్న ముస్లింలు

షాద్‌నగర్, జూన్17 : త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని షాద్‌నగర్ నియోజకవర్గంలో సోమవారం ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్‌నగర్ ఈద్గాతో పాటు కేశంపేట, ఫరూఖ్‌నగర్, కొందుర్గు, చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ఫరూఖ్‌నగర్ ఈద్గా వద్ద స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిలు ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, సోదరులకు పర్వదిన దిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు సుధీర్, చీపిరి రవియాదవ్, ఎండీ ఎజాజ్ అడ్డు, శ్రీనివాస్‌రెడ్డి, జమృత్‌ఖాన్, బా బర్‌ఖాన్, నల్లమోని శ్రీధర్, మంగ మధు, నీర టి వాసు, చెంది తిరుపతిరెడ్డి, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : త్యాగానికి ప్రతీక బక్రీద్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బక్రీద్ వేడుకలు సోమవారం మండల పరిధిలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలో మెకానిక్ బాబా నివాసంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముస్లింలు ఉదయం నుంచే ఆనందోత్సాహాలతో మసీదులు, ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక పార్థనలు చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మహ్మద్ మాసూం, మెకానిక్ బాబా, ఖలీల్, అలీం, కలీమ్, అజీమ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఇబ్రహీంపట్నం: త్యాగానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ పండుగను ఇబ్రహీంపట్నం నియోకవర్గ పరిధిలో సోమవారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయమే ఈద్గాలు, మసీదుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇబ్రహీంపట్నం, మంచా ల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్, ఆదిబట్ల, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీల్లో పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు ఈద్గాలు, మసీదుల వద్దకు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మంచాల : భక్తి విశ్వాసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ పండుగను మంచాల మండల పరిధిలోని గ్రామాల్లో ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. ఉదయమే ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : పట్టణంలో బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుకొకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రార్థనలకు వ చ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మసీదు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశా రు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల సీఐ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడులకను ఘనంగా జరుకొన్నారు. ఉదయమే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కడ్తాల్ : మండల పరిధిలో ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. కడ్తాల్‌లోని ఈద్గా వద్ద ఇమామ్ జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎస్సై వరప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, యువజన సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రాఘవేందర్, మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, మహ్మద్ జావిద్, మైనార్టీ నాయకులు లాయక్‌అలీ, వాహబ్, జహంగీర్‌అలీ, అసిఫ్‌అలీ, ఇర్షాద్, గౌస్, హిమాయత్‌అలీ, మహబూబ్‌అలీ, యూనస్, యూసఫ్, మోహిన్, అనిస్, నదీమ్, మేరాజ్, ఇద్రీస్, సల్మాన్, అమేర్, అతీక్, ఇర్షాద్, వాహబ్, నిజాం, లతీఫ్, సలీం, ఆజ్గర్‌అలీ, అహ్మ ద్, సాజీద్, జానీ, రఫీక్, బారీ, ఖాలేద్, మ న్సూర్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు పెద్ద ఎత్తున గొర్రెలు, మేకలను కొనుగోలు చేసి, మాంసాన్ని చుట్టు పక్కల వారికి, బంధువులకు పంచిపెట్టారు. విందు వినోదాలతో సంబరాలు చేసుకున్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఎస్సై ప్రసాద్, ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేశ్, మైనార్టీ నాయకుడు మహ్మద్ గౌస్ బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

షాబాద్ : మండల పరిధిలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం మండలంలోని పోతుగల్, షాబాద్, హైతాబాద్, బోడంపహాడ్, సోలీపేట్, మన్‌మర్రి, అంతారం, బొబ్బిలిగామ తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, అధికారులు

షాబాద్: బోడంపహాడ్‌లో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

వైభవంగా వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

ఆర్కేపురం, జూన్ 17 : ఆర్కేపురం డివిజన్ సౌభాగ్యపురం కాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపుర డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, కాలనీ వాసులు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌గుప్తా, నర్సింహారెడ్డి, మూర్తి, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, సిద్దగోని వెంకటేశ్ గౌడ్, శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్, మహేందర్‌రెడ్డి, శ్యామ్‌గుప్తా, పబ్బు శ్రీనివాస్, రమేష్ కురుమ, మహిళా అధ్యక్షులు లిక్కి ఊర్మిలారెడ్డి, స్వప్న తదితరులు ఉన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

సాయినగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన సాయినగర్ కాలనీవాసులు

యాచారం, జూన్ 17 : మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు సోమవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు లేకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. పారిశుధ్య సమస్యలతో ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీను, మస్కు నరసింహ, అంజయ్య, ముత్యాలు, శంకర్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి దందా

- టన్నుల కొద్దీ లోడ్లతో వెళ్తున్న మట్టి టిప్పర్లు
- పట్టించుకోని అధికారులు, పోలీసులు
- రోజుకు 100-120 వరకు వెళ్తున్న వాహనాలు
- ఇటుక బట్టీలకు సాగుతున్న వ్యాపారం
- రోడ్లు ధ్వంసం.. పొంచిఉన్న ప్రమాదం

చింతపల్లి నుంచి యాచారం మీదుగా వెళ్తున్న మట్టి టిప్పర్

యాచారం, జూన్ 17 : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నుంచి ఎర్రమట్టి తరలింపు జోరుగా కొనసాగుతున్నది. మాల్ నుంచి మండలం మీదుగా నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై మట్టి టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో వెళ్తున్నాయి. వీటిలో నిత్యం టన్నుల కొద్దీ మట్టిని ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల తదితర ప్రాంతాల్లోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. రాత్రి, పగలూ అనే తేడా లేకుండా మట్టి టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో వెళ్తున్నా అధికారులు, పోలీసులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. రవాణా చార్జీలను తగ్గించుకునేందుకు ఒక్కో వాహనంలో 40–50టన్నుల ఎర్రమట్టిని తీసుకెళ్తున్నాయి. నిత్యం 100–120 ట్రిప్పులతో పెద్ద సైజు టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ప్రధాన రహదారులు దెబ్బతింటున్నాయి. మండలంలోని మాల్, తమ్మలోనిగూడ, తక్కళ్లపల్లిగేటు, చింతపట్లగేటు, తక్కళ్లపల్లితండా, నక్కగుట్ట తండా, యాచారం, చౌదర్‌పల్లిగేటు, గున్‌గల్ తదితర గ్రామాల పరిధిలోని సాగర్ రహదారిపై మట్టి తరలింపు ఓవర్‌లోడ్‌తో ముమ్మరంగా తరలిస్తున్నారు.

వే బిల్లులు చూయిస్తూ..

అక్కడక్కడ వే బిల్లులను చూయిస్తూ డ్రైవర్లు మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. మట్టి తరలింపునకు మైనింగ్, ఇరిగేషన్ అనుమతులు ఉన్నాయో లేదో అని చూడకుండానే అధికారులు వాహనాలను వదిలేస్తున్నారని ఆరోపణలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్‌తో వందలాది టిప్పర్లు నిత్యం రాకపోకలు సాగిస్తున్నా సంబంధిత రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కొంత మంది అధికారులు కాంట్రాక్టర్ల ద్వారా ముడుపులు తీసుకొని ఓవర్‌లోడ్ టిప్పర్లను చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాహనాలను ఆపి ఆందోళన చేసేందుకు మండల ప్రజాప్రతినిధులు సిద్ధం అవుతున్నారు.

ఆగని మట్టి దందా..

ఇప్పటికే అదిబట్ల, ఇబ్రహీంపట్నం, యాచారంలో పలుమార్లు పోలీసులు టిప్పర్లను పట్టుకున్నప్పటికీ మట్టి దందా మాత్రం ఆగడంలేదు. టిప్పర్లు ఓవర్‌లోడ్ మట్టితో వెళ్లడంతో రోడ్డుపైనా మట్టి పెళ్లలు రాలిపడుతున్నాయి. దీంతో వాటి వెనకాల నుంచి వెళ్లే వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మట్టిపెళ్లలు ఎప్పుడు ఎవరిమీద పడుతాయోననే ఆందోళన వ్యకం చేస్తున్నారు. వీటి ద్వారా తరలిస్తున్న ఎర్రమట్టి నుంచి వచ్చే దుమ్ముతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారుల కండ్లల్లో దుమ్ము పడుతుండడంతో పలు అవస్థలు పడుతున్నారు. ఈ మట్టిని ఇటుక బట్టీలకు తరలించడంతో.. అటు ఇటుకల వ్యాపారం, ఇటు మట్టిదందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది. కానీ ఓవర్‌లోడ్ వాహనాలతో రోడ్లు ఒక్కసారిగా దెబ్బతింటున్నాయి. పైగా నిత్యం రహదారిపై రాకపోకలు సాగించే పెద్ద సైజు టిప్పర్లు యముడిని తలపిస్తున్నాయి. వేగంగా వెళ్తున్న టిప్పర్లతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు, ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి

యాచారం మీదుగా సాగర్ రహదారిపై ఓవర్‌లోడుతో వెళ్తున్న వాహనాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. చింతపల్లి నుంచి ఎర్ర మట్టి తరలిస్తున్న మట్టి టిప్పర్లపై పోలీసులు, ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఓవర్‌లోడ్‌తో టన్నుల కొద్దీ మట్టిని తరలించడంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. వీటి నుంచి మట్టి కింద పడుతుండడంతో ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేస్తాం.

- భూతరాజు నాగరాజు,
మాజీ వార్డు సభ్యుడు, యాచారం

ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్‌రెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీని సత్కరించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో కౌన్సిలర్ నర్సింహాగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు పీర్ల గూడెం గోపాల్‌గౌడ్, తదితరులు ఉన్నారు. – కొత్తూరు, జూన్ 17

ఘనంగా చండీ హోమం

పెద్దఅంబర్‌పేట, జూన్ 17 : మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని శ్రీలలిత భువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో కాలభైరవ, చండీ, రుద్ర హోమాలు ఘనంగా నిర్వహించారు. వేదపండితులు రావిరాల పరమేశ్వర శాస్త్రి, ఆలయ కమిటీ చైర్మన్ కే మహేందర్ ఆధ్వర్యంలో హోమాలు జరిపించారు. ఐదురోజులపాటు హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు నిత్యాన్నదానం ఏర్పాటు చేసినట్టు చైర్మన్ మహేందర్ తెలిపారు. కోట బాలకృష్ణ శర్మ సహకారంతో 11 మంది బ్రాహ్మణులు పూజలు నిర్వహించారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నం, జూన్ 17 : ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లోని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులున్నా తెలుసుకుని పరిష్కరించేందుకు మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం వెంకటనర్సప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులున్నా 9959226141 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

రేపు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల పాదయాత్ర

యాచారం, జూన్ 17 : హైదరాబాద్‌లో బుధవారం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ, పీఎం పీ బతుకు భరోసా పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ కమ్యూనిటీ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ఐక్య వేదిక మండల అధ్యక్షుడు మహేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు, తనిఖీలను నిరసిస్తూ 19న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహం నుంచి కోఠిలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొ టని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హన్మంత్‌రెడ్డి మృతి బాధాకరం

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 17 : మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ సర్పంచ్‌తో ఉప్పరిగూడ సహకార సం ఘం చైర్మన్ పదవులు చేపట్టిన హన్మంత్‌రెడ్డి సోమవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు మా ట్లాడుతూ.. హన్మంత్‌రెడ్డి మృతి ఎంతో బాధాకరమన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. హన్మంత్‌రెడ్డి అంత్యక్రియలు మంగళవారం చర్లపటేల్‌గూడ గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్ (తలకొండపల్లి), జూన్ 17 : మండల కేంద్రం సమీపంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన మిర్యాల శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని స్థానికులు వెల్దండ మండలంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించి చికిత్సను అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి శ్రీనివాస్‌ని పరామర్శించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వై ద్యులను ఆయన కోరారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆయన రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే తలకొండపల్లికి చెందిన భరత్ బైక్‌పై హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా పడ్డాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడిని, జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు. గాయపడిన భరత్‌కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడిగా రాంబాబు

నియామక పత్రం అందుకుంటున్న రాంబాబు నాయక్

ఆర్కేపురం, జూన్ 17 : సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడిగా అంగోతు రాంబాబు నాయక్‌ను ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యాలయంలో ఎన్నుకున్నారు. సోమవారం కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న సేవాలాల్ సేన ముఖ్య నాయకుల సలహాలు, సూచనలను అనుసరించి తాజా పరిణామాలపై త్రిసభ్య కమిటీ సమావేశమై అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి సమన్వయంతో సంఘ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ సేన బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో రెండోసారి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన త్రిసభ్య కమిటీ సభ్యులకు, సహకరించిన జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, శ్రేయోభిలాషులు, సేవాలాల్ సేన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.